కథ

# నిజాయితీ

''హరీశ్...?''

''ఆ..నేనే''

''నీతో మాట్లాడాలి ఇంట్లో వుంటావా?

''ఓ గంటలోగా వచ్చెయ్యి''

''సరే'' అని ఫోను క్రెడిల్ చేశాడు వెంకటేశం.

> ఇంటికెళ్లిన శ్రీమన్నారాయణకు నిద్ర పట్టలేదు. లంచమిచ్చి పనులు చేయించుకోవాలని తనకు పుట్టిన దుర్బుద్ధికి భగవంతుడు వేసిన శిక్ష అది అని అతను చెంపలు వాయించుకున్నాడు. అందుకు ఫలంగా తను పాతిక వేలు చెల్లించుకున్నాడు. జన్మలో ఇంక అలాంటి పనిచేయకూడదనుకున్నాడు. నిజాయితీగా బతకాలనుకున్నాడు శ్రీమన్నారాయణ.

వెంకటేశం, శ్రీమన్నారాయణలు కల్సి బంజారాహిల్స్‌కు వెళ్ళేటప్పటికి ముప్పావుగంట పట్టింది. ముందు హాల్లో ఎం.ఎల్.ఎ. ధర్మరాజుగారి దర్శనార్థం చాలామంది నిరీక్షిస్తున్నారు. హాల్లోంచి పైకి మెట్లెక్కి, ధర్మరాజుగారి కొడుకు హరీశ్ గదిలోకి వెళ్ళారు వాళ్ళు. వాళ్ళు వెళ్ళేటప్పటికి హరీశ్ సి.డి.ప్లేయరు నుండి వచ్చే ట్యూనుకు చేతులూ, కాళ్ళూ కదుపుతూ డాన్సు చేస్తున్నాడు.

మిత్రుడిని చూస్తూనే 'హాయ్ వెంకటేశ్'' అన్నాడు లోపలికి ఆహ్వానిస్తూ.

''వీరు మా బాబాయ్‌గారు. మీ నాన్నగారితో పని వుండి వచ్చారు. నువ్వు వీరిని మీ నాన్నగారికి పరిచయం చెయ్యాలి'' అన్నాడు వెంకటేశం శ్రీమన్నారాయణను పరిచయం చేస్తూ, సోఫాలో కూర్చున్నాక.

''అలాగే, అసలు పనేమిటో?'' అనడిగాడు హరీశ్.

శ్రీమన్నారాయణ చెప్పాడు. ''నేను పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసి ఈవధ్యే రిటైరయ్యాను. ఏదో చిన్న ఇల్లు కట్టుకున్నాను వికారాబాద్‌లో. ఇంకా ఇద్దరు ఆడపిల్లలున్నారు పెళ్ళికి. మా అబ్బాయికి డిఎస్‌సి కింద కడపలో అప్పాయింట్‌మెంట్ వచ్చింది. నాలుగేళ్ళ నుండి వాడు అక్కడే వుంటున్నాడు. చాలా దూరాభారం. పిల్లవాడు దగ్గరలో వుంటే నాకూ ఆర్థికంగా ఆదాయం కలిగినట్లవుతుంది. పిల్లవాడికి కడప జిల్లా నుండి రంగారెడ్డి జిల్లాకు ట్రాన్స్‌ఫరు కావాలి. ఇంటర్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌ఫరు కనుక అధికారులు వీలు కాదంటున్నారు. అనేకమైన చిక్కులు పెడ్తున్నారు. నాన్నగారు అధికార పార్టీ ఎమ్మెల్యే కనుక ఓ మాట చెబితే అయిపోతుందంటున్నారు. పిల్లవాడిని మా జిల్లాకు ట్రాన్స్‌ఫరు చేయించి పుణ్యం కట్టుకోండి. మీ మేలు ఈ జన్మలో మర్చిపోలేను'' అని.

'ఈ పనికి నాన్నగారి దాకా ఎందుకూ? నేను చేసి పెడ్తానులేండి. వివరాలు ఇవ్వండి'' అన్నాడు హరీశ్.

శ్రీమన్నారాయణ వివరాలు రాసిచ్చాడు.

'ప్రభుత్వంలో పనులు కావాలంటే గడ్డి వేయాల్సి వుంటుంది. నా స్వంత పనయినా చేతులు తడపకుండా పనికాదు. ఛీఫ్ సెక్రటరీగారు నాకు బాగా తెల్సు. ఆయన మా నాన్నగారికి క్లోజ్ ఫ్రెండు, తరచూ మా ఇంటికి వస్తూంటారు. నేను ఆయన్ని అంకుల్ అని పిలుస్తూ వుంటాను. ఆయన డబ్బు తీసుకోకపోయినా కింది గ్రహాలకు మనం శాంతి చేయాల్సి వుంటుంది. మీకు తెలీంది ఏముంది, మాటల్తో పన్లు కావు'' అన్నాడు హరీశ్.

''ఆ విషయం నాకూ తెల్సు బాబూ, బరువు లేకుండా కాయితాలు కదలవని నాకూ తెల్సు. ఓ అయిదు వేలు పట్టుకొచ్చాను. దీంతో పని జరిపించండి. పనయ్యాక మరో అయిదు ఇస్తాను'' అన్నాడు శ్రీమన్నారాయణ.

పెదవి విరిచాడు హరీశ్. ''పదికీ పదిహేనుకీ పన్లు కావండీ. ఓ ముప్ఫయి, నలభై వేలన్నా కావాలి. డబ్బు ఖర్చు కాకూడదు పన్లు కావాలంటే కుదరదు'' అన్నాడు.

ఆ పది వేలే ఎంతో కష్టపడి సంపాదించగలిగాడు శ్రీమన్నారాయణ. ఓ పరిచయస్థుడి దగ్గర రెండు రూపాయల వడ్డీకి తెచ్చాడు. ''బాబ్బాబూ మీరలా అనకండి. పది వేలు పుట్టించటానికే నాకు బ్రహ్మప్రళయమైంది'' అన్నాడు.

''బీద అరుపులు అరిస్తే పన్లు కావండీ. ఓ పాతికవేలు పట్టండి. అదీ మా వెంకటేశానికి మీరు కావాల్సిన వారు కనుక ఎలాగో మొహమాటపెట్టి పనయ్యేలా చూస్తాను. డబ్బు తర్వాత ఇస్తానంటే కుదరదు. గవర్నమెంటు ఆఫీసుల్లో గడ్డి కరవకుండా కాయితం వాసన కూడా చూడరు''

''ఈ పది వేలూ వుంచండి. మిగతా పదిహేనూ రెండు మూడు రోజుల్లో తెచ్చిస్తాను''

''వద్దు మీ దగ్గరే వుంచండి. మొత్తం పాతికవేలూ తెచ్చివ్వండి. రెండు మూడు రోజులు కాకపోతే రెండు నెలలు కానివ్వండి, తొందరేం లేదు. మీరెంత ఆలస్యం చేస్తే ట్రాన్స్‌ఫరూ అంత ఆలస్యమవుతుంది''

వికారాబాదుకూ కడపకూ బాగా దూరం అవటం వల్ల రెండు కాపురాలు పెట్టక తప్పని పరిస్థితి వచ్చింది. పిల్లవాడు బదిలీ అయి వస్తే తనకూ ఆర్థికంగా కలిసి వస్తుంది. రెండేళ్ళలో ఎలాగో ఆ ఇరవై వేలూ సర్దుకోవచ్చు అనుకున్నాడు శ్రీమన్నారాయణ. భార్య గొలుసు అమ్మితే మరో పదిహేను వేలు వచ్చాయి. రెండు రోజుల తర్వాత శ్రీమన్నారాయణ, వెంకటేశం కలిసివచ్చి హరీశ్‌కు పాతిక వేలూ సమర్పించుకున్నారు.

''ఇంక మీరు నిశ్చింతగా వుండండి. రెండు నెలల్లో మీ అబ్బాయికి ట్రాన్స్‌ఫర్ అవుతుంది. ఇవాళ జులై ఐదు కదా, సెప్టెంబరు ఐదుకల్లా రండి. ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ మీ చేతిలో పెడ్తాను'' అన్నాడు హరీశ్.

''మిమ్మల్ని నమ్ముకున్నాను, భారమంతా మీదే'' అన్నాడు శ్రీమన్నారాయణ.

''నన్ను నమ్ముకుని చెడిపోయిన వాళ్ళు లేరు''

చెప్పిన టైముకు వెళ్ళారు వెంకటేశం, శ్రీమన్నారాయణలు.

''వచ్చారా! ఈ గవర్నమెంటు ఉద్యోగులున్నారు చూడండి, డబ్బులకు కూడా పనిచెయ్యరు, మళ్ళీ మొన్న మా అంకుల్ ఛీఫ్ సెక్రటరీని కలిశాను. 'వస్తాయిరా, రెండు రోజులాగు' అన్నారు. మీరు మరో వారం తర్వాత కలవండి'' అన్నాడు హరీశ్.

మళ్ళీ వారం రోజుల తర్వాత వెళ్ళారు వెంకటేశం, శ్రీమన్నారాయణలు. అయితే, హరీశ్



ఇంట్లో లేడు.

''చిన్నయ్యగారు బె గుళూరు వెళ్ళారు. గుర్రాల రేసులున్నాయంట ''' అన్నాడు నౌకరు రాములు.

''ఎప్పుడొస్తారు?'' ిగాడు శ్రీమన్నారాయణ.

''ఈ నెలంతా ఆడే వు ారు''

ఎం.ఎల్.ఎ గారి బంగ్లా ాటి వచ్చాక అడిగాడు శ్రీమన్నారాయణ, వెంకటే ాన్ని ''మనిషి నమ్మకస్థుడేనా? పనిచేస్తాడా? లే మన డబ్బుకి తిలోదకాలు ఇచ్చుకోవాల్సిందేనా? ' అని.

''ఏమో బాబాయ్, ి స్వరం కల్సి కాలేజీలో చదువుకున్నాం. మనిషి మ ివాడే. మోసం చేస్తాడనుకోను. చదువులయ్యా నేనిటు బిజినెస్‌లోకి దిగాను. అతను రాజకీయా ల్లోకి చేరాడు. ఈమధ్య కలిసి కూడా చాలా రో ాలయింది. మనిషిలో మార్పు వచ్చిందేమో. ప్రస్తు ం పాలకపార్టీ యూత్ వింగ్‌కు లీడరు కూడా అ ్యాడు. రాజకీయంగా కెదిగే మనిషి డబ్బు తీసుకుని కూడా పనులు చేసి ట్టకపోతే పలుకుబడి వుంటుందంటావా?'' న్నాడు వెంకటేశం.

మళ్ళీ రెండుసార్లు వచ్చాడు శ్రీమన్నారాయణ. ంకటేశం బిజినెస్ పనిమీద వెళ్ళటం వల్ల తనొక్కడే చ్చారు. మొదటిసారి హరీశ్ ఇంట్లో దొరకలేదు. ండోసారి దొరికినా శ్రీమన్నారాయణకేం ఆశ కల లేదు. ''ఇంకో పదిహేనయినా కావాలంటున్నాండీ, డబ్బు ఖర్చుపెట్టకపోతే ఎంత ఇన్ఫ్లుయెన్స్ పయోగించినా ప్రయోజనం లేదు'' అన్నాడు.

''అప్పుడు పాతిక్కి అయిపోతుంది అన్నాంగా. మళ్ళీ పదిహేను వేలంటే నా వల్ల కాదు''

''అంటే మీరిచ్చిన ఆ పాతికా తిన్నాననా మీ ద్దేశం. అసలు వెంకటేశం వచ్చాడని మీ కేసు పుచ్చున్నాను. లేకపోతే నేనిలాంటి చచ్చుకేసులు ఎంటర్‌టైన్ చెయ్యను''

''పోన్లెండి నాకు ట్రాన్స్‌ఫరు అక్కర్లేదు. నా పాతిక వేలూ నాకిప్పించండి''

''డబ్బెక్కడుంది? వాళ్ళు తినేశారు. ఇంకో పదిహేనిస్తే పనిచేస్తామంటున్నారు''

''అంటే ఇంకో పదిహేనిస్తే పనవుతుంది, లేకపోతే డబ్బుకు నీళ్ళొదులుకోవాలి. అంతేగా మీరు చెప్పేది''.

''అంతేగా మరి!''

''మళ్ళీ పదిహేను ఇస్తే మాత్రం పనవుతుందన్న గ్యారంటీ ఏమిటి?''

''గ్యారంటీ ఎవరు చెప్పగలరండీ ఇలాంటి కేసుల్లో, కొంత రిస్కు తీసుకోక తప్పదు''

''రిస్కు తీసుకోగలిగే తాహతు నాకు లేదు బాబూ'' అని వచ్చేశాడు శ్రీమన్నారాయణ.

''వెధవ కేసు, చచ్చుకేసు. డబ్బివ్వాలట. ఎక్కడుంది డబ్బు! అది ఎప్పుడో మింగేసింది రొష్ని. పాతిక వేలూ పుచ్చుకుని ఒక్క ముద్దు కూడా పెట్ట

కాకాని చక్రపాణి

లేదు లం...! ''ఆయన కళ్ళుకప్పి వ ‍ూమెక్కడకైనా వెళ్దాం. ఇక్కడ కుదరదు. ఆమాత్ర అర్థం చేసుకో కపోతే ఎలా, ప్రేమించాను ప్రేమిం ‍ాను అంటూ నావెంట పడటం తప్ప'' అంది రోష .

''ఎవరా ఆయన?''

''మా బావ. మహా కర్కోట ‍ుడు. ఇంట్లో నుంచి బయట పడటమే కష్టంగా వు ది.''

''డబ్బు పుచ్చుకునేటప్పుడు ‍ులియదా, ఆ సంగతి?''

''మా అమ్మకు ఒంట్లో బాగ ‍ేదు, ఆమెకి పంపాలి అని తీసుకున్నాను కానీ నే ‍ు డబ్బు మని షిని కాను. కావాలంటే రేపు మా బావనడిగి నీ డబ్బు నీకిస్తానులే''

''నేను డబ్బు ఇవ్వమని అడిగా ఏం? నాతో ఓ గంట సేపయినా గడపమని అడి ‍ు కానీ''

''ఆ గడపటమూ అవీ పెళ్లయ్యా ''

''పెళ్ళంటే మాటలా? ఎంత త ‍ంగం వుంది. అయినా మనకిప్పుడేం తొందర''

''నాకేం తొందర లేదు. నువ్వు తొందర పడ కుండా వుంటే చాలు. నువ్వేమనుక ‍ోతే, మరో పదిహేను వేలు సర్దగలవా, అమ్మకి ప ‍ాలి. వీలయి తేనే, బలవంతం ఏంలేదు''

అక్కడ 'సరే' అని వచ్చాడు కా ఇంతవరకూ ఏ చేపా గాలంలో పడలేదనుకుంటూ ‍టే శ్రీమన్నా రాయణ వచ్చాడు. అతనికి బా ‍ులో డబ్బు తీయటం ఇష్టంలేదు. శ్రీమన్నారాయ ‍ు ఇస్తాడేమో నని చూశాడు కానీ, 'వెధవ' మింగు ‍ు పడలేదు.

కొడుక్కు బదిలీ కాలేదు కాని అప్పుతెచ్చీ, భార్యగొలుసు అమ్మి తెచ్చిన డబ్బు గ ‍ంగలో కలిసిన ట్లయింది శ్రీమన్నారాయణ పరిస్థి ఆయనకేం చేయాలో తోచడం లేదు. వ్యాకుల ‍ుపోయాడు. ఊరంతా తిరిగి సాయంత్రానికి సీ ‍ుఫలమండీలో వున్న అన్న కొడుకు వెంకటేశం ఇంట ‍ు వచ్చాడు.

పిన తండ్రిని చూడగానే అడిగా ‍ు వెంకటేశం ''నీ పనైందా బాబాయి! ఇంతకు మ ‍ుదే వరంగల్లు నుండి వచ్చాను. నువ్వు పొద్దున వచ్చా ‍ుటగా''

శ్రీమన్నారాయణ పరిస్థితి వివరించి చెప్పాడు.

''హరీశ్ ఇంత మోసం చేస్తాడని ‍ు నుకోలేదు. ఎం.ఎల్.ఎ. ధర్మరాజుగా ‍ు నాకు తెల్సు. రెండు మూడు సా ‍ు హరీశే పరిచయం చెయ్యగా చూశా . ఆయనతో చెప్పుకుంటే దారి చూప ‍ు డేమో చూద్దాం'' అన్నాడు బాధ ‍ు పోతూ వెంకటేశం. తను ఆయన్ని గ ‍ు లోకి దింపిన బాధ కలిగింది అతనికి.

శ్రీమన్నారాయణకు నమ్మకం ‍ు గలేదు కానీ, ప్రయత్నం చేయడం ‍ు నష్టమేమీ లేదనిపించింది. ఆ డబ్బు ‍ు యినా తన పలుకుబడిని ఉపయోగి ‍ు

పిల్లవాడి ట్రాన్స్‌ఫరు చేయిస్తాడేమోనని ఆశప డ్డాడు ఆ ‍ున. మర్నాడు పొద్దున ఎనిమిది గంటల కల్లా ఎ ‍ుల్.ఎ.గారింటికి వెళ్ళారు శ్రీమన్నారా యణ, వె ‍ుకటేశంలు. అప్పటికే జనం ప్రభువుగారి దర్శనార్థ ‍ు వేచి వున్నారు. ఓ కాయితం ముక్క మీద తన పేర రాసి లోపలకు పంపాడు వెంకటేశం. ఓ రెండు ‍ుంటలు నిరీక్షించాక అయ్యగారి దగ్గర నుండి పి ‍ుపు వచ్చింది.

గదిలో కి వెళ్ళగానే, ''ఎవరయ్యా నువ్వు? నిన్నె క్కడో చ ‍ుసినట్టుందే'' అన్నాడు ధర్మరాజు.


''నేను హరీశ్ ఫ్రెండునండి. ఒకటి రెండు సార్లు మిమ్మల్ని కలిశాను'' అని చెప్పాడు వెంకటేశం.

''అవ ‍ు కదూ! ఇప్పుడు జ్ఞప్తికొచ్చింది. సరే, ఏం పనిమీ ‍ు వచ్చావు?''

వెంకటేశం తన పినతండ్రి శ్రీమన్నారాయణని పరిచయం చేసి, తాము ట్రాన్స్‌ఫరు విషయంలో ఆయన్ని కలవాలని రావటం, హరీశ్ తనే ఆ పని చేస్తానని చెప్పటం, పాతిక వేలు తీసుకోవటం, అప్పటి ను ‍ుండి పనిచెయ్యకుండా తమని తిప్పటం– అన్నీ చెప్పి ''మీరయినా మాకు న్యాయం చేస్తారని వచ్చాం'' అన్నాడు వెంకటేశం.

ఎం.ఎల్.ఎ ధర్మరాజు ముఖం గంటు పెట్టుకుని బెల్లు కొ ‍ు నౌకర్ని పిల్చి, ''చిన్నయ్యగార్ని నేను రమ్మన్నా ‍ుని చెప్పు'' అన్నాడు.

హరీశ్ వచ్చి, తండ్రి పక్కన కుర్చీలో కూర్చుం టుండగా ధర్మరాజు కొడుకు మీద గయ్యిమని లేచాడు. ''నీకసలు బుద్ధుందా? పరువు తీస్తు న్నావు. ట్రాన్స్‌ఫరు కేసులు ముప్పయి, నలభయి వేలకవుతా ‍ుయా? నేను కనీసం లక్ష పుచ్చుకోకుండా ఇలాంటి కేసులు టేకప్ చెయ్యను. పాతిక, ముప్పై వేలకి ఎవ ‍ు చేస్తారు? వీళ్ళిచ్చింది ఆ గడ్డి కొడుకు లకు ఇమ్మ ‍ుటావు. వాళ్ళు మింగేసి, దాహం దాహం అంటూ ‍ుంటారు. ఇక్కడ మనకు మాటపోలా? మనకు ‍ుంత బుద్ధయినా వుండాలి, చూసైనా తెల్సుకోవా ‍ులి. లేకపోతే ఇలాంటి తంటాలే వస్తుం టాయి. నువ్వు•ఫ్రెండని మొహమాటపడ్డే, వాళ్ళు పడ్తారా? ‍ుసిన నిర్వాకం చాలుగానీ, ఇంకెప్పుడూ



ఇలా చెయ్యకు'' అని, వెంకటేశం, శ్రీమన్నారాయ ణల వంక తిరిగి ''సరే, పిల్లాడేదో తెలీక పొరపాటు చేశాడు. ఓ లక్ష పుచ్చుకు రండి. ట్రాన్స్‌ఫరు చేయిం చేద్దాం. పైగా ఇది మన స్వంత కేసు కనుక అంతలో పనయ్యేట్టు చూస్తాను'' అన్నారు.

''లక్ష రూపాయలు నే జన్మలో చూడలేదు. నావల్ల కాదు. ట్రాన్స్‌ఫరక్కర్లేదు. ఆ పాతిక వేలూ ఇప్పించండి చాలు'' అన్నాడు శ్రీమన్నారాయణ.

''డబ్బెక్కడుంది? ఏరా, ఆ పాతికా వాళ్ళకిచ్చే శావు కదూ? చూశారా, ఇచ్చేశాట్ట. తప్పుడు కొడుకులు, డబ్బు కతికి కూడా పనిచెయ్యలేదు. ఇప్పుడు ఇమ్మంటే ఇస్తారా? అయినా డబ్బు రాబ ట్టుకునే ప్రయత్నం నేను చేస్తాను. మీరు మరో వారం రోజుల తర్వాత కలవండి. ఇక మీరెళ్ళండి'' అన్నాడు ధర్మరాజు.

దింపుడు కళ్ళం ఆశ కూడా పోయింది శ్రీమ న్నారాయణ, వెంకటేశంలకు. బయటకొచ్చాక, ''లాభంలేదు, బాబాయి! హరీశ్ ఇంత మోసగాడ నుకోలేదు. ఆ డబ్బుకు మనం నీళ్ళు వదులుకోవా ల్సిందే'' అన్నాడు వెంకటేశం.

''పోన్లే. ఆ డబ్బు మన్దికాదు, పోయింది, నువ్వేం బాధపడకు'' అన్నాడు శ్రీమన్నారాయణ.

★★★

ఆరోజు రాత్రి భోజనానికి కూర్చుంటూ, ''హరీశ్ ఏడీ, ఎక్కడికెళ్ళాడు!'' అని అడిగాడు భార్యని.

''నాకు చెప్తేగా, తెలిసేందుకు?'' అంది ఆయన భార్య వరలక్ష్మి.

''కొడుకు ఎక్కడికెళ్తున్నాడో, ఏం చేస్తున్నాడో తెల్సుకోనక్కర్లా? ఉన్నావు ఎందుకూ?''

''సరేలెండి. మీ తండ్రీ కొడుకులను బాగుచే యడం నావల్ల కాదు. కొంపలార్పే పని మీరు చేస్తు న్నారు, వాడికీ నేర్పుతున్నారు''

''నోర్మూసుకో. తెలిసి చావదు, చెప్తే అర్థం కాదు. పది కొంపలారితేగాని ఒక కొంప నిలబ డదు. మనవాడు పైకివచ్చే లక్షణాలు కనబడుతు న్నాయి. ఆ పాతిక వేలెక్కడ తగలెట్టాడో వెధవ!''

''ఏ పాతిక వేలూ?''

''నీకనవసరంగానీ, వాడినో కంట కనిపెడ్తూ వుండు. నాల్రోజుల్లో వాడిని మంచి రాజకీయవేత్తగా తీర్చిది ద్దుతాను. తండ్రి పేరు నిలబెడతాడు''

తండ్రి పేరు నిలబెట్టాల్సిన హరీశ్ ఆరోజు ఇంటికి రాలేదు. మరి నాలుగు రోజులు రాలేదు. తండ్రి ఎంక్వయిరీ మొదలెట్టాడు. ఎక్కడికె ళ్ళాడో అంతుచిక్కలేదు. ఇంట్లో నుండి వెళ్ళే ముందు బాంకులో పాతిక వేలు డ్రా చేసినట్టు తెలిసింది. బెంగు ళూరులోను, గిండీలోనూ గుర్రాల

రేసులు కూడా లేవు. ఎక్కడికెళ్ళాడో తెలీక తల పట్టుకు కూర్చున్నాడు ధర్మరాజు. ఇంట్లో నౌకర్ల నందర్నీ పిల్చి ఆరా తియ్యసాగాడు.

''మలక్‌పేటలో ఆడెవరో అమ్మాయిగారు వుంటారండీ? ఆరింటికి తరచూ వెళ్తుంటారండీ'' అని చెప్పాడు గోదావరి యాసలో నర్సయ్య.

''నీకు ఇల్లు తెల్సా?''

''తెల్సండీ, ఓటి రెండుసార్లు అమ్మాయిగారికి పళ్ళుబుట్టలు ఇచ్చిరమ్మంటే ఇచ్చొచ్చానండీ''

''మరి చెప్పి చావ్వేం ఇప్పటి దాకా, సరే పద అక్కడికెళ్దాం''

ధర్మరాజూ, నర్సయ్యా కారులో మలక్‌పేట వెళ్ళారు. కారు ఓ పెద్ద భవంతి ముందు ఆగింది. ధర్మరాజు, నర్సయ్య లోపలికి వెళ్ళారు. నర్సయ్య బెల్లు కొట్టాడు. ఎవరో నౌకరు వచ్చి తలుపు తీశాడు.

''ఎవరండీ?'' అనడిగాడు.

''ఇంటి యజమానులెవరూ లేరా? ఎమ్మెల్యే ధర్మరాజయ్యగారు వచ్చారని చెప్పు'' జవాబిచ్చాడు నర్సయ్య.

''కూసోండి'' అని మర్యాద చేసి లోపలికె ళ్ళాడు నౌకరు.

చక్కటి అలంకరణలతో అభిరుచి వెలార్చేటట్టు వుంది ఆ హాలు. సోఫాలో కూర్చున్నాడు ధర్మరాజు. ఆ ఇంటి ముందు తన ఇల్లు దివిటీ ముందు దీపంలా వుంది. యజమాని వెనుక చేతులు కట్టుకుని నిలబడ్డాడు నర్సయ్య.

ఓ గంట నిరీక్షించాక నడివయస్సులో వున్న ఓ వ్యక్తిమెట్లుదిగి కిందకొచ్చాడు. ధర్మరాజుకెదురుగా సోఫాలో కూర్చుని పైపు ముట్టించి, ''ఎవరు? ఏం కావాలి?'' అడిగాడు, పొగ బయటికి వదులుతూ.

''ఈరు ఎమ్మెల్లే ధర్మారాజయ్య గారండీ, మా అబ్బాయిగారు అమ్మాయిగారి కోసం వచ్చే వారండీ, ఆరు ఈడున్నారేమోనని వచ్చామండీ'' అని నర్సయ్య చెప్పాడు.

''ఇక్కడెందుకుంటాడు? ఇక్కడెవరూ లేరు'' అన్నాడా నడివయస్సు మనిషి.

''అమ్మాయిగారు వున్నారాండి''

''లేరు''

''ఏడ కెళ్ళారండీ?''

''నీ గోలేమిటి? ఎక్కడికో వెళ్ళారు. ఇంక పదండి'' అని లేవబోయాడతను.

''మనం ఓ క్షణం కూర్చుని తీరిగ్గా మాట్లాడుకుంటే సమస్య విడిపోతుంది. అందుకు మీరు సహకరించాలి'' అన్నాడు ధర్మరాజు కల్పించుకుంటూ.

అతనో క్షణం ధర్మరాజు వంక చురుగ్గా చూసి, ''సరే, ఏమిటో చెప్పండి'' అన్నాడు.

''మా అమ్మాయి, మా అబ్బాయి చనువుగా వుంటున్నారని తెల్సింది. నాలుగు రోజుల క్రితం బాంకు నించి పాతికవేలు తీసుకెళ్ళాడు పిల్లవాడు. ఆ డబ్బు పుచ్చుకుని ఇద్దరూ కల్సి ఎటయినా ఉడాయించారేమోనని నాకనుమానంగా వుంది''

''ఓ, చచ్చు పాతిక వేలా? కనీసం లక్షయినా లేకుండా అదెవర్తోనూ వెళ్ళదు. మీవాడు మరెవర్నిలేపుకెళ్ళాడో? అది మాత్రం కాదు''

''ఏమో ఎవరు చెప్పొచ్చారు? మీ అమ్మాయి తోనే వెళ్ళినట్టు నాకనిపిస్తోంది''

''అది అబద్ధమని రుజువు చేస్తాను'' అంటూ అతను ఫోనెత్తి ఏదో నంబరు రింగ్ చేశాడు. ''హలో, కొడైకెనాల్ కాంటినెంటల్ హోటలేనా? రూం నంబర్ త్రీజీరోత్రీకి కనెక్టు చేయండి'' అనడిగాడు. కనెక్షను రాగానే, ''ఎవరూ? శిరీషేనా? నీ వెంటెవడొచ్చాడు? హరీశా? ఎమ్మెల్లే ధర్మరాజు కొడుకా? నీకు బుద్ధుందా అసలు? పరువు తీస్తున్నావు. పాతికవేలు తెచ్చిన వెధవతో కులకటానికి కొడైకెనాల్ పోయావా? ఛా.ఛా. మరీ ఇంత దిగజారుడు కూడదు. మనకు స్వంత బుద్ధయినా వుండాలి, చెప్తేనయినా వినాలి. లేకపోతే ఇలాంటి తంటాలే వస్తుంటాయి. మనకు మొహమాటాలుండ కూడదు. ఆ వెధవ 'ప్రేమ దోమ' అని ఏడిస్తే మాత్రం...చేసిన నిర్వాకం చాలుగానీ, వెంటనే అక్కడ నుండి బిచాణా ఎత్తేసి స్పాట్ నంబర్ టూకి వెళ్ళండి. ఆ, ఇమీడియట్'' అని ఫోను క్రెడిల్‌చేసి, ''క్షమించండి, అంతగా అనుభవం లేక చేసిన పని, నేను కేసు సెటిల్ చేస్తే, కనీసం లక్షయినా పుచ్చుకుంటాను. మనం పెద్దలం కల్సుకున్నాం. కేసు సెటిల్ చేద్దాం. మీ వాడు పదిహేను వేలు ఇచ్చాట్ట. మిగతా ఎనభై ఐదువేలూ ఏర్పాటు చేయండి. రెండు రోజుల్లో మీ వాడు మీ ముందుంటాడు'' అన్నాడు ఆ వ్యక్తి.

''డబ్బు ఏర్పాటు చేయకపోతే మావాడు రాడా?''

''ఏమో ఏం చెప్పగలం? కొడైకెనాల్ నుంచి బిచాణా ఎత్తేశారు. అక్కడ నుండి ఊటీకి వెళ్ళారేమో. కాశ్మీరుక్కూడా వెళ్ళి వుండవచ్చు''.

''మరో పాతిక వేలిస్తాను. మావాడిని ఇంటికి పంపెయ్యి''

''కుదర్దు. బేరాల్లేవు. అదీ మా శిరీష మీవాడంటే ఇష్టపడుతోంది కనుక లక్షకు సెటిల్ చేశాను. లేకపోతే రెండు లక్షలయినా మీరిచ్చుకోవాల్సి వచ్చేది. ఇంక పదండి'' అన్నాడు లేస్తూ.

''ఇంత దుర్మార్గమా? పోలీసులకు చెప్పి నిన్ను బొక్కలోకి తోయిస్తాను.''

''హోం మినిష్టరుగారి నంబరు కలిపిచ్చేదా?''

అవాక్కయిపోయాడు ధర్మరాజు.

''నేనసలు మీ వాడిమీద ఐపిసి 497 సెక్షను కింద అడల్టరీ కేసు పెట్టబోతున్నాను.''

''అదేమిటి?''

''పెళ్లయిన దాంతో లైంగిక సంబంధం కలిగి వుంటే ఐదేళ్ల జైలు శిక్ష, జుర్మానా కూడా విధించ వచ్చు''

''ఆ పిల్ల మీకేమవుతుంది?''

''నా పెళ్ళాం''

మర్నాటికల్లా మారుమాటాడకుండా మిగతా ఎనభై అయిదువేలు చెల్లించాడు ధర్మరాజు.

''తొక్క ఝూడించకు, పనయిపోయింది కదా అని. అదీ వాడు కలిసి దిగిన ఫొటోలున్నాయి. నాకు బిజినెస్ అంటే బిజినెస్సే. డబ్బు పుచ్చుకున్నాక, ఐ డెలివర్ ద గూడ్స్. నీలాగా కాదు. రెండు రోజుల్లో మీ వాడొస్తాడు, వెళ్ళు'' అన్నాడా వ్యక్తి.

ఇంటికెళ్లిన శ్రీమన్నారాయణకు నిద్ర పట్టలేదు. లంచమిచ్చి పనులు చేయించుకోవాలని తనకు పుట్టిన దుర్బుద్ధికి భగవంతుడు వేసిన శిక్ష అది అని అతను చెంపలు వాయించుకున్నాడు. అందుకు పణంగా తను పాతికవేలు చెల్లించుకున్నాడు. జన్మలో ఇంక అలాంటి పనిచేయకూడదనుకున్నాడు. నిజాయితీగా బతకాలనుకున్నాడు శ్రీమన్నారాయణ.

డబ్బిచ్చి ఇంటికెళ్లిన ధర్మరాజుకూ నిద్ర పట్టలేదు. తనింతగా మోసపోయిందెప్పుడూ లేదు. అయినా, అవినీతిలో కూడా నీతి, నిజాయితీ వుండాలన్న పాఠం నేర్చుకున్నాడతను. వెన్ యు గాట్ ద మనీ, యు షుడ్ డెలివర్ ద గూడ్స్. ఆమాత్రం నిజాయితీ లేకపోతే ఎలా? తను డబ్బు తీసుకుని కూడా ఒకోసారి జనానికి పనులు చేసిపెట్టలేదు. అదే కొడుకు వెధవకి అలవాటయింది. తప్పుడు పని! జీవితంలో నిజాయితీ లేకపోతే ఎలా? జనం నమ్మొద్దూ ఇకపైన నిజాయితీగా బతకాలనుకున్నాడు ధర్మరాజు.

★

